గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ. సి.వి.నాగార్జున రెడ్డి

సివిల్ మిసిల్లెనియస్.నంబరు.64 మరియు 65/2015

**ఉమ్మడి తీర్పు:-**

ఎల్.బి.నగర్, రంగారెడ్డి జిల్లా వివేకవంతుడైన రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి, ఓ.ఎస్.నెంబరు.103/2013లోని ఐ.ఏ.నెంబరు.1452 మరియు 1453/2013లోని ఉమ్మడి ఉత్తర్వు నుండి ప్రస్తుత సివిల్ మిస్లేనియస్ అప్పీళ్లు వెలువడినవి.

మొదటి అప్పీలుదారుడు కంపెనీ యొక్క డైరెక్టర్ల బోర్డును మార్పు చేయుట నుండి అప్పీలుదారులను నిరోధించుట కొరకు మరియు మొదటి అప్పీలు దారుడు- కంపెనీ యొక్క స్థిర మరియు చరాస్తులను, అమ్మట, తనఖా, కౌలు ద్వారా గాని వేరు విధంగా గాని, దావా పెండింగులో ఉండగా, అన్యాక్రాంతము లేక తాకట్టు నుండి అప్పీలుదారులను నిరోధించుట కొరకు ప్రతివాదులు దాఖలు చేసిన పిటిషన్లను రెండింటి పైన పేర్కొన్న ఉత్తర్వు ద్వారా క్రింది కోర్టు అనుకూలంగా ఉత్తర్వు నిచ్చెను.

అప్పీలుదారుల పక్షమున హాజరైన, విజ్ఞానవంతుడైన న్యాయవాది శ్రీ.ఎస్.రవి మరియు ప్రతివాది తరపున హాజరైన విజ్ఞానవంతుడైన సీనియర్ న్యాయవాది శ్రీ పి.శ్రీరఘు రామ్ వాదనలు విన్నాను.

విచారణ సందర్భంలో, క్రింది కోర్టులో ఐ.ఏ.లు పెండింగు ఉండగా, అప్పీలుదారులు నెంబరు.2 నుండి 5లు, అప్పీలుదారు-1 కంపెనీ డైరెక్టర్లను మార్చి వేసెను.ఈ సంఘట దృష్ట్యా మరియు అప్పీలుదారులు నెంబరు.2 నుండి 5లచే, అప్పీలుదారు నెంబరు.1 నిర్వహించబడుచున్న ఇంకొక వాస్తవము దృష్ట్యా, అప్పీలుదారు నెం.1 కంపెనీ యొక్క కూర్పు యొక్క మార్పును నిరోధించు ఉత్తర్వు ఏవిధంగానైనా ప్రతివాది ప్రయోజనం కలుగచేయునా, అను ప్రశ్నను ఈ కోర్టు వేసినది.ప్రతివాదుల పక్షమున సూచనలపై, హాజరుతున్న వివేకవంతుడైన సీనియర్ న్యాయవాది, తన క్లేయింటు, ఐ.ఏ.నెం.1452/2013లో క్రింది కోర్టు ఇచ్చిన ఉపశమనము అత్యవసరమను కొనుట లేదని, పేర్కొనెను.

కేసు విచారణ సందర్భంగా, తేదీ .12.03.2015న ఐ.ఎ.నెం.1453/2013 లో జారీ చేసిన నిషేధాజ్ఞ ఉత్తర్వును ఇచ్చుటకు సంబంధించి, ప్రతివాది యొక్కహితమును కాపాడుటకు అప్పీలుదారుడు-1 సంస్థ

యొక్క స్థిరాస్తులను మరియు భారీ యంత్రము మరియు యంత్ర జాలముల విక్రయానికి క్రింది కోర్టు అనుమతించిన ఉత్తర్వు పరిమితమైనట్లైతే, అది సమంజసమైనదిగా ఉండవచ్చునని ఈ కోర్టు తన అభిప్రాయమును వ్యక్తపర్చినది.

సూచనలపై, హాజరౌతున్న, అప్పీలుదారుల విద్యావంతుడైన సీనియర్ న్యాయవాది.పునర్విమర్శ యొక్క ఉత్తర్వు క్రింద, పైన పేర్కొన్న పరిణామము మేరకు పరిమితం చేయుటకు, తన క్లయింట్లుకు అభ్యంతరము లేదని, పేర్కొనెను.

విద్యావంతుడైన సీనియర్ న్యాయవాదులూ, ఇద్దరూ దావా పెండింగులో ఉండగా, అప్పీలుదారులు నెంబరు.2 నుండి 5లు భాధ్యత వహించియున్న అన్నీ వ్యవహారములు, దావా ఫలితమునకు లోబడి ఉండుటకు, నిష్పక్షపాతముగా అంగీకరించినారు.

విద్యావంతుడైన సీనియర్ న్యాయవాదుల పైన ఏకాభిప్రాయం పరిగణించుచూ, రెండు సి.ఏం.ఏ లు ఈ క్రింది షరతులకు లోబడి, పరిష్కరించబడినవి.

(1)అప్పీలుదారు నెం.1 యొక్క బోర్డు, డైరెక్టర్ల కూర్పును మార్చుట నుండి, అప్పీలుదారులు నెం.2 నుండి 5 లను, నిరోధించు ఐ.ఏ.నెం.1452/2013
ఉత్తర్వు రద్దు చేయబడినది. దావా పెండింగ్ లో ఉన్న సమయంలో, అప్పీలుదారు నెం.1 కంపెనీ కూర్పుకు, దాని యొక్క ఫలితమునకు లోబడి ఉండును;

(2) అప్పీలుదారు నెంబరు.1 చెందిన అన్నీ వ్యవహారములను కొనసాగించుటకు, అప్పీలుదారులు నెం.లు 2 నుండి 5లు ఆంక్షలు లేని స్వేచ్చాకు అనుమతింపబడినాడు.కానీ, అప్పీలుదారు నెం.1 యొక్క స్థిరాస్తులు, మరియు భారీ యంత్రములను మరియు యంత్ర జాలములను అన్యాక్రాంతము లేక మూడవ వ్యక్తి హితమును గాని చేయుట నుండి నిరోధించబడుచున్నారు.

(3)అప్పీలుదారులు నెం. 2 నుండి 5లు భాధ్యత వహించు అన్ని, అప్పీలుదారు నెం.1 కంపెనీ యొక్క అన్ని వ్యవహారములు, దావా ఫలితములపై ఆధారపడి యుండును.

సి.ఎం.ఏ పరిష్కార క్రమంలో, పెండింగులో ఉన్న మధ్యంతర దరఖాస్తులు నిష్ఫలమైనందున కొట్టివేయబడినవి.

సి.వి.నాగార్జున రెడ్డి, న్యాయమూర్తి

13 మార్చి, 2015